TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 218 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ గురువారం.05.03.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

రిపోర్టర్లు కావలెను

TGTEL/25/A1907 అమృత్ తెలంగాణ తెలుగు దిన పత్రిక

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న

TGTEL/25/A1907 అమృత్ తెలంగాణ తెలుగు దిన పత్రిక

మీకు సరైన వేదిక... అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది.

ఇంకెందుకు ఆలస్యం

9849973404, 6304156955

వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

# వారసత్వ ఉత్పత్తులను ప్రోత్సహించాలి

హైదరాబాద్. అమృత్ తెలంగాణ:మరుగున పడుతున్న భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కళాఖండాల సంపదను ప్రపంచానికి పరిచయం చేసేందుకే జాతీయ భౌగోళిక సూచిక (జీఐ) ఏర్పడిందని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. దీనిలో సాధారణ ప్రజలు మొదలు పారిశ్రామికవేత్తలు, కళాకారులు, మహిళా స్వయం సహాయక బృందాలు కూడా భాగస్వాములుగా ఉన్నారని వివరించారు. వారసత్వ సంపదను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదనీ, అందువల్ల జీఐ గుర్తింపు పొందిన ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కేఎల్ యూనివర్సిటీ, ఫెడరేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎఫ్ఎస్ఎమ్ఈ), కేంద్ర ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ (ఎమ్ఎస్ఎమ్ఈ), తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తా ధ్వర్యంలో మంగళవారంనాడిక్కడి సత్యసాయి నిగమాగమనంలో భారత్ జీఐ మహోత్సవాలను బండారు దత్తాత్రేయ ప్రారంభించారు. 16 రాష్ట్రాలకు చెందిన జీఐ గుర్తింపు ఉత్పత్తుల ఎగ్జిబిషన్‌ను కూడా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీఐ అనేది ఆయా ప్రాంత ప్రజల ఆత్మగౌర వానికి ప్రతీకలు అనీ, పోచంపల్లి ఇక్కత్ చీరలు, కాంచీపురం, మైసూర్ చందనం వంటి అంశాలను ప్రస్తావించారు. ఇవి దేశప్రతిష్టను ఇనుమడింప చేస్తున్నాయనీ, ఆత్మనిర్భర్ భారత్‌కు జీఐ ఉత్పత్తులు బలమైన ఆధారమని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లోని జీఐ ఉత్పత్తులను కూడా ఆన్‌లైన్ ద్వారా అంతర్జాతీయ మార్కెట్లకు పంపే అవకాశాలు ఇప్పుడు ఉన్నాయనీ, ఆ సాంకే తిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని కొత్త మార్కెట్‌ను సృష్టించుకోవాలని సూచించారు. ఉద్యోగ, ఉపాధి భద్రతలో ఎమ్ఎస్ఎమ్ఈ రంగం దేశానికి వెన్నెముక అనీ, కేంద్ర ప్రభుత్వం ఆ రంగానికి రూ.10వేల కోట్ల నిధుల్ని కేటాయించిందనీ, దాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. నేటితరం యువత సంప్రదాయ కళారంగంలోకి ప్రవేశించాలనీ, ఆయా ఉత్ప త్తులకు దేశీయ, అంతర్జాతీయ ప్రచారం కల్పించాలని చెప్పారు. దానికోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్విని యోగం చేసుకో వాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర హ్యాండ్‌లూమ్, టెక్స్ టైల్స్, హ్యాండీ క్రాఫ్ట్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి శైలజా రామయ్యర్ మాట్లాడుతూ జీఐ గుర్తింపు అనేది పేటెంట్ వంటిదేనని స్పష్టం చేశారు. జీఐ రిజిస్ట్రేషన్లు క్రమంగా పెరుగుతున్నాయనీ, దానికి అవసరమైన మార్కెటింగ్‌పై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెడుతున్నాయని తెలిపారు. జీఐ గుర్తింపు కళాకృతు లకు సంబం ధించి నకిలీల బెడద తీవ్రంగా ఉందనీ, దాన్ని నివారించేందుకు ఎన్‌ఫోర్స్ మెంట్ పనిచేస్తున్నదని చెప్పారు. అయినప్పటికీ అసలు, నకిలీ మధ్య తేడాను ప్రజలకు వివరించగలిగితే జీఐ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగు తుందని అభిప్రాయపడ్డారు. జీఐ ఉత్పత్తుల డాక్యుమెంటేషన్ జరగాలనీ, మార్కెటింగ్‌ను ప్రోత్సహించేందుకు పారిశ్రామికసంస్థలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. పరిశ్రమల



శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వచ్చినా, జీఐ గుర్తింపును నిలుపుకోగలగడమే అసలైన సవాలుగా నిలుస్తుందన్నారు. దేశంలో ఎమ్ఎస్ఎమ్ఈ రంగంలోనే 65శాతం ఉపాధి అవకాశాలు ఉన్నాయనీ, దాన్ని ప్రోత్సహించేందుకే ప్రభుత్వాలు ఎగ్జిబిషన్లు సహా ఇతర మార్గాల్లో మార్కెటింగ్ అవకాశాలు సృష్టిస్తున్నాయని తెలిపారు. జీఐ ఉత్పత్తుల అప్‌గ్రేడ్‌తో పాటు ఉద్యోగ్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని సూచించారు. ఎఫ్ఎస్ఎమ్ఈ జాతీయ అధ్యక్షులు ఏపీకే రెడ్డి మాట్లాడుతూ పారిశ్రామికవేత్తలు విద్యాసంస్థల నుంచే తయారవ్వాలనీ, ఇంజినీరింగ్ విద్యావిధానంలో ఆ తరహా మార్పులు చేయాలని సూచించారు. విద్యార్థులను కేవలం ఉద్యోగులుగా కాకుండా, ఉద్యోగ సృషి ?టకర్తలుగా మార్చా లనీ, పారిశ్రామిక అవకాశాలు, ప్రభుత్వ పథకాలపై వారికి విద్యార్థి దశలోనే అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రస్తుతం దేశంలో పారిశ్రామిక నిరర్థక ఆస్తుల (ఎన్‌పీఏ) ప్రమాణాలు అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయనీ, ప్రభుత్వ సహకారంతో వాటిని అధిగమించాలని చెప్పారు. కార్యక్రమంలో బీహార్ రాష్ట్ర మాజీ ప్రిన్సిపల్ సెక్రటరీ కే పరశురామయ్య, కేఎల్ యూనివర్సిటీ ప్రతినిధి రాఘవరావు, ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్మాల్ ఇండిస్ట్రీస్ అసోసి యేషన్ అధ్య క్షులు ఎం రాజమహేందర్‌రెడ్డి, జీఐ నిపుణులు గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ విద్యార్థులకు అండగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: పేద విద్యార్థుల ఉన్నత చదువులకు భరోసా కల్పిస్తూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. ఎంబీబీఎస్ విద్యార్థులకు అండగా నిలిచారు. బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన 16 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు వారి విద్యా సంవత్సరం ఫీజుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) బుధవారం హైదరాబాద్‌లో ఫీజు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు శుభాకాంక్షలు చెప్పారు. కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, సమాజంలోని పేద విద్యార్థులు వైద్యులుగా ఎదిగేందుకు తన వంతు సహకారాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని అభినందించారు. ఏటా అనేక మంది విద్యార్థులకు విద్యా ఖర్చుల కోసం ఆర్థిక సాయం చేస్తూ, వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న లక్ష్మారెడ్డి సేవా దృక్పథం అందరికీ ఆదర్శనీయమని చెప్పారు. బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతోనే 'బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్' ద్వారా నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. వైద్య విద్య అభ్యసించే విద్యార్థులకు ఫీజుల భారం కలగకుండా చూస్తామనీ, వారు భవిష్యత్తులో గొప్ప వైద్యులుగా మారి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 16 మంది వైద్య విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు, తమ చదువుకు అండగా నిలిచిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# తగ్గిన ధాన్యం కొనుగోలు



న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: దేశంలో బఫర్ స్టాక్స్ కోసం ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ) సహా పారాస్టేటల్ సంస్థలు ఫిబ్రవరిలో బియ్యం కొనుగోళు 17 శాతం తగ్గించాయి. బీహార్, హర్యానా, పంజాబ్, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాలు ఈ జాబితాలో ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో మాత్రం పెరుగుదల నమోదైంది. అయితే 2025-26 ఖరీఫ్ సీజన్‌లో మొత్తం కొనుగోళ్లు 463.06 లక్షల టన్నులకు చేరి, గతేడాది కంటే 1.9 శాతం పెరుగుదలను నమోదు చేసింది.

2025-26 ఖరీఫ్ బియ్యం కొనుగోలు లక్ష్యం 477.49 లక్షల టన్నులుగా ఉంటే.. దాన్ని మాత్రం చేరలేకపోయింది. అక్టోబర్-ఫిబ్రవరి వరకు కొనుగోలు 463.06 లక్షల టన్నులుగా నమోదైంది. గతేడాది నమోదైన 454.36 లక్షల టన్నుల కంటే ఇది కాస్త ఎక్కువే. ఇక 2024-25లో ఖరీఫ్, రబీ మొత్తం కొనుగోలు 545.22 లక్షల టన్నులుగా ఉంది. 2026 ఫిబ్రవరి 1 నాటికి ఎఫ్‌సీఐ వద్ద బియ్యం నిల్వలు 74.04 మిలియన్ టన్నులుగా ఉన్నాయి. ప్రజా పంపిణీ వ్యవస్థకు ఏడాదికి కావాల్సింది సుమారు 41 మిలియన్ టన్నులు.

# కాంగ్రెస్ వల్లే సామాన్యులకు పదవులు



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:స్వాతంత్ర్యం అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అనేక సంస్కరణలు తెచ్చిందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాహుల్ గాంధీ ప్రధాని అవడమంటే దేశానికి గ్రహణం పట్టినట్టు అని కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. 2009లో ప్రధానమంత్రి కావాలని అవకాశం వచ్చినా రాహుల్ గాంధీ కాలేదనీ, గుజరాత్‌లో నరేంద్రమోడీ పారాచూట్ నాయకునిగా వచ్చి సీఎం అయ్యారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ తెచ్చిన రాజ్యాగంతోనే సామాన్యులకు పదవులు వచ్చాయనీ, అందులో భాగంగానే బండి సంజయ్ కూడా కేంద్ర మంత్రి అయ్యారని తెలిపారు.

ఆయకట్టును స్థిరీకరించాలి : మంత్రి ఉత్తమ్‌కు వినతి

సిద్దిపేట జిల్లా పరిధిలోని రంగనాయక సాగర్ రిజర్వేయర్ నుంచి డి10 కెనాల్ నుంచి జనగామ నియోజకవర్గంలోని కొమురవెల్లి మండలంలోని తపాస్‌పల్లి రిజర్వేయర్ డి3 కెనాల్ పరిధిలో ఉన్న ఆయకట్టును స్థిరీకరించాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు. ఈ మేరకు హైదరాబాద్ సచివాలయంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. దూల్మిట్ట, చేర్యాల మండలాల పరిధిలోని కమలాయపల్లి, అర్జున్ పట్ల, ఆకునూరు, జాలపల్లి, లింగాపూర్, దూల్మిట్ట గ్రామాల పరిధిలోని సుమారు 7 వేల ఎకరాలకు రంగనాయక సాగర్ డి10 కెనాల్ కింద స్థిరీకరించాలని విజ్ఞప్తి చేశారు.

బండి సంజయ్ వ్యవహారశైలి మార్చుకోవాలి : మంత్రి పొన్నం ప్రభాకర్

కేంద్ర మంత్రి బండి సంజయ్ తన వ్యవహార శైలిని మార్చుకోవాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. ఈ మేరకు బుధవారం ఒక ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలని ఆశించడం ఒక రాజకీయ పార్టీగా తమ హక్కు అని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో నాయకత్వం ఎవరికి దక్కాలో నిర్ణయించేది బండి సంజయ్ కాదనీ, ప్రజలే న్యాయ నిర్ణేతలని గుర్తుచేశారు. బీజేపీ దేశాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టిందని ఆయన విమర్శించారు.

# ఖాకీ వర్సెస్ ఖద్దర్

కరీంనగర్.అమృత్ తెలంగాణ: రాజకీయాల్లో ఆరోపణలు, ప్రత్యారోపణలు సహజం. కానీ, అవి ఒక అధికారి వ్యక్తిగత జీవితాన్ని, వారి కుటుంబ సభ్యులను తాకినప్పుడు అది వివాదాంశమవుతుంది. ప్రస్తుతం కరీంనగర్ జిల్లాలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, పోలీస్ కమిషనర్ (సీపీ) గౌస్ ఆలం మధ్య జరుగుతున్న పరిణామాలు సరిగ్గా ఇదే పరిస్థితిని తలపిస్తున్నాయి. గతంలోనే ఒకసారి సీపీపై అనుచిత వ్యాఖ్యలు చేసి, క్షమాపణలు చెప్పి వెనక్కి తగ్గిన ఎమ్మెల్యే.. ఇప్పుడు మళ్లీ అదే సీపీని టార్గెట్ చేస్తూ చేసిన వ్యాఖ్యలు రాజకీయ, పోలీసు వర్గాల్లో పెను దుమారం రేపుతున్నాయి. ఆధారాలు ఉన్నాయి.. 15 రోజుల్లో బయట పెడతానని ఎమ్మెల్యే సవాల్ విసురుతుంటే.. మరోవైపు సీపీ గౌస్ ఆలం న్యాయపోరాటానికి సిద్ధమవుతున్నారు.

వివాదానికి ఆజ్యం పోసిన 'హైదరాబాద్ ప్రెస్‌మీట్'

ఇటీవల హైదరాబాద్‌లో మీడియా వేదికగా ఎమ్మెల్యే




కౌశిక్‌రెడ్డి చేసిన ఆరోపణలు కరీంనగర్ పోలీసు యంత్రాంగాన్ని ఉలిక్కిపడేలా చేశాయి. ఒక ప్రముఖ షాపింగ్ మాల్ నుంచి ఎన్వోసీ కోసం రూ. 25 లక్షలు వసూలు చేశారని, ఇందులో ఏసీపీ విజయ్ కుమార్, సీఐ సజన్‌రెడ్డి పాత్ర ఉందని ఎమ్మెల్యే ఆరోపించారు. ఇక్కడి నుంచి సీపీ వ్యక్తిగత విషయాలపైనా వ్యాఖ్యలు చేశారు.

# మహిళల హెల్త్ ప్రొఫైల్‌కు రంగం సిద్ధం



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: స్వయం సహాక సంఘాల మహిళల హెల్త్ ప్రొఫైల్‌ను రూపొందించే కార్యక్రమాన్ని అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల ఎనిమిదో తేదీ నుంచి ప్రారంభించాలని అధికారులను వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్యశాఖ నిర్వహించాల్సిన కార్యక్రమాలపై బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష చేశారు. అందులో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ, ఆరోగ్యశ్రీ సీఈవో ఉదరు కుమార్, డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం, డీఎంఈ నరేంద్ర కుమార్, టీవీవీపీ కమిషనర్ అజరుకుమార్, డీహెచ్ రవిందర్ నాయక్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

99 రోజుల యాక్షన్ ప్లాన్ ఇలా...

ఈ నెల ఆరో తేదీ నుంచి జూన్ 12 వరకూ నాలుగు దశల్లో 99 రోజులపాటు చేపట్టనున్న కార్యక్రమాలపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ దిశానిర్దేశం చేశారు. అధికారులు రూపొందించిన ప్రణాళికను స్వల్ప మార్పులతో ఆమోదించారు. తొలి దశలో మార్చి ఆరో తేదీ నుంచి 31వ తేదీ వరకు 26 రోజుల పాటు మాతా శిశు సంరక్షణ, కౌమార దశ బాలికలు, వృద్ధుల ఆరోగ్య సేవలపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. ఆస్పత్రుల్లో పారిశుధ్య నిర్వహణ, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, ఆస్తుల వెరిఫికేషన్ వంటి పరిపాలనా పరమైన అంశాలను చక్కదిద్దడంతో పాటు.. క్షేత్రస్థాయిలో రక్తహీనత నివారణ, పాఠశాలలు, అంగన్‌వాడీల్లో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారని తెలిపారు. మార్చి 8 నుంచి మూడు దశల్లో రాష్ట్రంలోని 46 లక్షల మంది మహిళలకు తెలంగాణ డయాగ్నస్టిక్స్ సహకారంతో ఒక్కొక్కరికి 30 రకాల పరీక్షలు చేస్తారని వివరించారు. తొలి దశలో ప్రతి జిల్లా నుంచి ఐదు మండలాల్లో, రెండో దశలో మరో 10 మండలాల్లో, చివరి దశలో మిగిలిన అన్ని మండలాల్లో స్క్రీనింగ్ చేపట్టనున్నట్టు తెలిపారు. మొత్తం స్క్రీనింగ్‌ను ఆరు నెలల్లో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రెండో దశలో(ఏప్రిల్ 1 నుంచి 15 వరకు) అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి వాటిని గుర్తించేందుకు సబ్ సెంటర్ల పరిధిలో విస్తృతమైన స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేస్తారని చెప్పారు. జిల్లా డే కేర్ కేన్సర్ సెంటర్లలో కీమోథెరపీ సేవలను మ్యాపింగ్ చేయడంతో పాటు డయాలసిస్ రోగులకు వైరల్ ఇన్ఫెక్షన్ పరీక్షలు తప్పనిసరి చేయాలని ఆదేశించారు. ఏప్రిల్ 16 నుంచి మే 15 వరకు సాగే మూడో దశలో అంటువ్యాధుల నియంత్రణ, ప్రజారోగ్య సన్నద్ధతపై దృష్టిసారించాలని సూచించారు. టీబీముక్త్ భారత్ లక్ష్యంగా టీబీ కేసులను గుర్తించడంతో పాటు ఎండలు ముదురుతున్న నేపథ్యంలో వడదెబ్బ, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించాలనీ, అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. మే 16 నుంచి జూన్ 12 వరకు నాలుగో దశలో పట్టణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను విస్తరించనున్నట్టు తెలిపారు. జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మేడ్చల్ పరిధిలోని 145 అర్బన్ పీహెచ్‌సీలను పాలిక్లినిక్స్‌గా అప్‌గ్రేడ్ చేసి, స్పెషాలిటీ వైద్య సేవలను అందించాలని మంత్రి సూచించారు.

# కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు.




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్:- కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో, బుధవారం సాయంత్రం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ హోలీ వేడుకలలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, సంక్షేమ అధికారి మిల్కా, డిపిఓ రమేష్, డిఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్, డివైఎస్ఓ శ్రీనివాస్, ఎల్డియం ఉత్పల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజు, మెప్మా పిడి రాజు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ, హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# జిల్లాలో మార్చి 6 నుండి 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై కలెక్టర్ రాజర్షిషా సమీక్ష




సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐటిడిఎ పీఓ యువరాజ్ మర్మాట్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్ లతో కలిసి ఆయన ఈ కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ 99 రోజుల కార్యక్రమం 10 ప్రధాన అంశాల ఆధారంగా సాగుతుందని, ప్రతి అంశానికి ఒక నోడల్ అధికారి పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. మార్చి 6 నుండి 15 వరకు అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలు, ప్రభుత్వ కార్యాలయాలలో పారిశుధ్య డ్రైవ్ పెండింగ్ ఫైళ్ల పరిష్కార కార్యక్రమం చేపట్టాలని, మార్చి 12న కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు, కార్పొరేటర్లు, ఇతర ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 2వ తేదీన జిల్లాలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి వంటి సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలను చదివి వినిపించాలని తెలిపారు. గ్రామ స్థాయి (ఏప్రిల్ 2), మండల స్థాయి (ఏప్రిల్ 16), నియోజకవర్గ స్థాయి (మే 2), జిల్లా స్థాయి (మే 22) రాష్ట్ర స్థాయిలో (జూన్ 2) ఐదు దశల్లో నిర్వహించబడుతుందన్నారు. రైతులకు సోలార్ కనెక్షన్ల ప్రయోజనాలు వివరించడం, పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పరిశీలన, మహిళా శిశు సంరక్షణ మరియు పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు భాగస్వాములై విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ, డిఆర్డీఓ రవీందర్, ఆర్డీఓ స్రవంతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# లయన్ గ్రూప్ మిత్ర బృందం చలివేంద్రాన్ని ప్రారంభించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి .




బోరంచు శ్రీకాంత్ రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ వేసవి తాపాన్ని తీర్చేందుకు లయన్ గ్రూప్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి పలువురు బాటసారులకు మంచినీటిని అందజేసి చలివేంద్రాన్ని ఏర్పాటుచేసిన మిత్రమండలి సభ్యులను అభినందించారు.అనంతరం లయన్ గ్రూప్ అధ్యక్షులు శశికాంత్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాంత్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. కౌన్సిలర్‌రాము , కౌన్సిలర్ గజ్జల విజయ్, మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్,ఉప సర్పంచ్ స్వప్న అడెల్లు, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగరాజు , సోయం విక్రమ్ , రెండ్ల రాజన్న , ఆలిమ్, లయన్ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.



రిబ్బన్ కట్ చేస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి పక్కన కౌన్సిలర్ విజయ్

# ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలి

భువనగిరి:అమృత్ తెలంగాణ: రాబోయే రంజాన్ పండుగను ప్రశాంతంగా, సామరస్య వాతావరణంలో నిర్వహించుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాలులో వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు,వివిధ కుల సంఘాల నాయకులతో అడిషనల్ ఎస్పీ లక్ష్మీ నారాయణ తో కలిసి అదనపు కలెక్టర్ పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రంజాన్ పండుగను సోదరభావంతో, శాంతి భద్రతలకు భంగం కలగకుండా జరుపుకోవాలన్నారు. ప్రార్థనా స్థలాల వద్ద తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి మౌలిక సదుపాయాలను సంబంధిత శాఖలు సమన్వయంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ అధికారులు పండుగ రోజుల్లో ప్రత్యేక బందోబస్తు, ట్రాఫిక్ నిర్వహణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని విజ్ఞప్తి



చేశారు.జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజల సహకారంతో రంజాన్ పండుగను విజయవంతంగా పూర్తి సమన్వయంతో పండుగ జరపాలన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలిన

## ఇండ్లు లేని నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్లను సద్వినియోగం చేసుకోవాలి ముధోల్ మాజీ ఎమ్మెల్యే జీ. విఠల్ రెడ్డి..

నిర్మల్ జిల్లా ముధోల్ మార్చు 4 అమృత్ తెలంగాణ ముధోల్ నియోజకవర్గం బాసర మండలంలోని లబ్ది గ్రామంలో మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ విలేజ్ గా సెలెక్ట్ చేయడం జరిగింది. దానిలో భాగంగా సుమారు 82 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగింది 82 ఇందిరమ్మ ఇండ్లలో 60 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు జరుగుతున్నవి. పూర్తిగా నిర్మాణం పూర్తి అయిన ఇండ్లను పరిశీలించడం జరిగింది. ప్రతి గ్రామంలో కూడా సుమారు 10 నుంచి లేదా 50 వరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతున్నది గ్రామాలలోని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,కి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా



ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కు మాజీ ఎమ్మెల్యే వెంట ఏఎంసి వైస్ చైర్మన్ ఎండి ఫారుక్ హైమాద్ మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ బామ్ని రాజన్న, లాబ్ది గ్రామ మాజీ సర్పంచ్ అమృత్ పటేల్, మాజీ సర్పంచ్ బాబురావు మరియు లబ్ధిదారులు ఉన్నారు.

# నిర్మల్ పట్టణ అభివృద్ధికి సహకరించండి

## ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును మర్యాద పూర్వకంగా కలిసిన మున్సిపల్ ఛైర్మెన్ అప్పాల కావ్య గణేష్ చక్రవర్తి



ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిసి నిర్మల్ పట్టణ అభివృద్ధికి సహకరించాలని విన్నవించిన మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ అప్పల కావ్య గణేష్ చక్రవర్తి...

నిర్మల్ జిల్లా మార్చ్ 4 అమృత్ తెలంగాణ నిర్మల్ పట్టణము పై ప్రత్యేక శ్రద్ధ చూపి అభివృద్ధికి సహకరించాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రిని మున్సిపల్ ఛైర్మన్ అప్పాల కావ్య, వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తిలు కోరారు. నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి శ్రీహరి రావు, మాజీ మంత్రి వేణుగోపాల చారితో కలిసి మంత్రి జూపల్లిని కలుసుకున్నారు. నిర్మల్ అభివృద్ధి తో పాటు పట్టణంలోని చారిత్రకమైన శ్యామఘడ్ , బత్తిస్ ఘడ్ లను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని విన్నవించారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్టు ఛైర్మెన్ అప్పాల కావ్య గణేష్ చక్రవర్తిలు పేర్కొన్నారు.

# సామాజిక మాధ్యమాలలో రెచ్చగొట్టేలా ప్రవర్తించవద్దు.

పెద్దమ్మతల్లి విగ్రహ ధ్వంసం పై గొడవలకు దారి తీసేలా ప్రవర్తించవద్దు.

ఇంస్టాగ్రామ్ నందు రెచ్చగొట్టేలా పోస్టు చేసిన యువకుని కే పై బోథ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు, సెల్ఫోన్ స్వాధీనం.

బోథ్ సిఐ డి గురుస్వామి

నిందితుని వివరాలు : జాదవ్ వినోద్ (28) S/O ప్రకాష్, బోథ్.

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ 2 రోజుల క్రితం భీంపూర్ మండలంలో జరిగిన పెద్దమ్మ తల్లి విగ్రహ ధ్వంసం ఘటనపై సోషల్ మీడియా ఇంస్టాగ్రామ్ నందు అనుచిత వాక్యాలు చేసిన బోథ్ పట్టణానికి చెందిన యువకుడు జాదవ్ వినోద్ (28) పై బోథ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని సిఐ డి గురుస్వామి తెలిపారు. అనుచితంగా వ్యాఖ్యలు చేస్తూ రెచ్చగొట్టేలా ప్రవర్తించినందుకుగాను బోథ్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి సెల్ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగిందని బోథ్ సీఐ డి గురుస్వామి తెలిపారు. ప్రజలు పుకార్లను నమ్మవద్దని బోథ్ సిఐ డి గురుస్వామి తెలిపారు. సోషల్ మీడియా నందు రెచ్చగొట్టేలా ప్రవర్తించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కొందరు వ్యక్తులు వాట్సప్ నందు మరియు ఇంస్టాగ్రామ్ ఫేస్బుక్ లాంటి సామాజిక మాధ్యమాలలో ఇతరులను రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తున్నారని, వారి పట్ల కఠినంగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. సామాజిక మాధ్యమాలను గమనించేందుకు ప్రత్యేక బృందం ద్వారా పర్యవేక్షణ జరుగుతుందని తెలిపారు. కొందరు వ్యక్తులు




రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తూ ఇరు వర్గాల మధ్య గొడవలకు దారి తీసేలా ప్రవర్తించినట్లయితే పోలీసు చర్యలు తప్పవని హెచ్చరించారు.

# వెటర్నరీ సబ్ సెంటర్లలో కనీస వసతులు కల్పించాలని కలెక్టర్ కు వినతి

భువనగిరి .అమృత్ తెలంగాణ: యాదాద్రి భువనగిరి జిల్లాలో పనిచేస్తున్న వెటర్నరీ సబ్ సెంటర్లలో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరీ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సిద్ధగోని వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి భూషబోయిన నరసింహా యాదవ్ ల ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రత్యేకంగా మహిళా ఉద్యోగులు వాష్‌రూమ్ సౌకర్యం లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని, తాగునీరు, విద్యుత్, కూర్చునే సదుపాయాలు వంటి



ప్రాథమిక వసతులు లేకపోవడం వల్ల ఉద్యోగుల ఆరోగ్యం, పనితీరు దెబ్బతింటోందని అన్నారు. కొంతమంది మహిళా ఉద్యోగులు వాష్‌రూమ్ సౌకర్యం లేక నీళ్లు తాగడానికే భయపడే పరిస్థితి ఏర్పడిందని, వెటర్నరీ సబ్ సెంటర్లు గ్రామీణ ప్రాంతాలలో పశు వైద్య సేవలను అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని, జిల్లాలోని అన్ని వెటర్నరీ సబ్ సెంటర్లలో మహిళలకు ప్రత్యేక వాష్‌రూములు, తాగునీరు, విద్యుత్, ఇతర ప్రాథమిక సదుపాయాలు వెంటనే కల్పించవలసిందిగా కోరారు.

# కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు.





నిర్మల్ జిల్లా మార్చ్ 4 అమృత్ తెలంగాణ నిర్మల్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో, బుధవారం సాయంత్రం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ హోలీ వేడుకలలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ దంపతులు, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ సాయికిరణ్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ, హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# 'కుమ్మెర' లేవనెత్తిన ప్రశ్న

## హిందువులంతా బంధువులేనా?....

అమృత్ తెలంగాణ భారత రాజ్యాంగం సమానత్వం అనే మహోన్నత విలువలపై నిర్మించబడింది. ఆ పునాదులకు రూప శిల్పి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్. కానీ ఇప్పటికీ రాజ్యాంగం ఆశించిన సమానత్వం ఆమడదూరంలోనే ఉన్నది. అయితే, హిందువులంతా బంధువులమనే భారతీయ సమాజంలో దేవాలయం దగ్గర కులం పేరుతో జరిగిన దాడి మరోమారు హిందు ధర్మంలో అసమానతలను నొక్కిచెబుతున్నది. ఇదీ హిందుత్వానికి మాయనిమచ్చ. ఇటీవల నాగర్ కర్నూలు జిల్లా, కుమ్మెర గ్రామంలో మల్లన్న స్వామి జాతరలో బిసి చాకలి కుటుంబంపై జరిగిన దాడి దేశాన్ని కుదిపేస్తుంది.

రెండు నెలల పసిబిడ్డను అత్యంత క్రూరంగా కాలితో తన్ని హత్య చేసిన ఆ గ్రామ అగ్రకుల పెత్తందారుల ఆధిపత్యం మానవత్వానికి మచ్చగా మిగిలింది. ఒక శిశువు ప్రాణం కుల అహంకారానికి బలి కావడం కేవలం నేరమే కాదు, అది మానవత్వంపై జరిగిన దాడి. దేవాలయ ప్రవేశం, ఆధ్యాత్మిక హక్కుల విషయంలో సబ్బండ కులాలపై వివక్ష- ఆధునిక భారతదేశంలోనూ బహిర్గతమవుతుంది. శివుని సమానత్వానికి ప్రతిరూపమైన మల్లన్న దేవుడి గుడిలో జరిగిన ఘటన అనేక ప్రశ్నలను లేవనెత్తుతుంది. ఇది కేవలం ఒక గ్రామ సమస్య కాదు, ఆధ్యాత్మిక నిర్మాణంలో దాగి ఉన్న అసమానతలకు ప్రతిబింబంగా నిలిచింది.

ఈ అన్యాయంపై మొట్టమొదట గళమెత్తిన నాయకుడు బిసి, ఎస్సి, ఎస్టి ఎస్టీల విముక్తి ఉద్యమ రథసారథి డాక్టర్ విశారదన్ మహరాజ్. ఆయన హిందూ ధర్మంలో బిసి, ఎస్సి, ఎస్సిల వాటా ఎంత? అని వేసిన ప్రశ్న పలువురుని ఆలోచింపచేస్తుంది. ప్రపంచానికే విద్య, విజ్ఞానం, సంస్కృతి పంచిన గొప్ప దేశం మనది. 'హిందువులంతా బంధువులు అనే నినాదం మహోన్నతమైనది. కానీ ఆ నినాదం వాస్తవ జీవితంలో ప్రతిబింబిస్తుందా? అనేది ప్రశ్నార్థకమే! కుమ్మెర గ్రామ ఘటన దీనికి సజీవ సాక్ష్యం. వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న వర్ణ-కుల వ్యవస్థ ఈ దుర్ఘటనకు మూలకారణం.

మేమే అధిపతులం అనే మనస్తత్వం పెరిగి, అది బలహీనులపై బలవంతుల దౌర్జన్యానికి పురిగొల్పుతున్నది. దీంతో ప్రజాస్వామ్య ఆలోచనలను పాతరేస్తూ ప్రతిచోట కులస్వామ్య కోరలు రాజ్యమేలుతున్నాయి. ఇదీ దేవాలయాల నిర్వహణ కమిటీలో, పీఠాధిపతుల్లో, ప్రధాన పూజారి స్థానాల్లో, ఆధ్యాత్మిక నిర్ణయ కేంద్రాల్లోనూ స్ఫురిస్తోంది. ఈ ఆధ్యాత్మక ప్రదేశాలలో అణగారిన వర్గాలకు ప్రాతినిధ్యం లేకపోవడమే ఈ ఆధిపత్యానికి నిదర్శనం.

ఏ దేవుడైన సమానత్వం బోధిస్తాడు. కానీ అగ్రకులాలు ఆధిపత్యం ఒక వ్యవస్థను నిర్మించుకొని బిసి, ఎస్సి, ఎస్టిలను శూద్రులుగా, బానిసలుగా చూస్తున్నారు. అయినా దళిత, బహుజనులు హిందువులంతా బంధువులుగానే భావించుకుంటూ వేల సంవత్సరాలుగా హిందూ మతాన్ని కాపాడుతున్నారు. చారిత్రకంగా వారికి ఆయుధం, భూమి, సంపద, విద్య వంటి ప్రధాన వనరులపై సమాన హక్కులు లభించలేదు. ఈ సామాజిక కట్టుబాట్లు, అసమానతల వల్ల దేశ రక్షణ, ఆర్థిక స్థితి, సామాజిక ఐక్యత దెబ్బతిన్నది. ఉదాహరణకు భారతీయ హిందురాజు పృధ్వీరాజ్ చౌహాన్ కాలంలో జరిగిన తరైన యుద్ధాలలో మహమ్మద్ గోరి భారతదేశాన్నీ ఆక్రమించాడు. ఈ యుద్ధంలో బహుజనుల భాగస్వామ్యం లేకపోవడం వలన దేశం ఆక్రమణకు గురైంది.

వారి చేతిలో అధికారం ఉండి ఉంటే ఎవరు కూడా కన్నెత్తి చూసే సాహసం చూపేవారు కాదు. ఇప్పటికీ భారతదేశంలో కొన్ని కులాల చేతిలో అధికారం కేంద్రీకృతం కావడం వల్లనే అభివృద్ధి సాధించలేకపోతుంది. దీనికి ప్రధాన కారణం హిందూమతంలోని బిసి, ఎస్సి, ఎస్టిలకు అధికారం ఇవ్వకపోవడమే. నేటికీ గ్రామస్థాయి నుంచి పట్టణాల వరకు హిందు ధార్మిక కార్యక్రమాలలో అగ్రకులాధిపత్యం రాజ్యమేలుతుందనడానికి కుమ్మెర ఘటన మనకు ఒక గట్టి హెచ్చరిక. ఇది ఆధునిక భారతదేశంలో మానవ హక్కుల ఉల్లంఘన.

దేవాలయం ఒక వర్గం సొత్తు కాదు, భక్తి కులాన్ని అడగదని, దేవుడు జాతి పత్రం చూడదు అనే మాటలు 'ఆదర్శాలు' గానే మిగులుతున్నాయి. రోజురోజుకు భయంకరమైన కులం కుట్రలు చాపకింద నీరులా విజృంభిస్తున్నాయి. వెనుకబడిన కులాలను తమ ఆధీనంలో ఉంచుకోవాలనే ఆధిపత్య పోకడలు కొనసాగున్నాయి. ఇప్పటికీ అక్కడక్కడ గ్రామాల్లో అట్టడుగు కులాల ఆలయ ప్రవేశాన్నీ అడ్డుకోవడం, సామాజికంగా బహిష్కరించడం వంటి ఘటనలు వెలుగులోకి వస్తుండడం ఇందుకు ఉదాహరణ. అదేవిధంగా ఆ వర్గాలు రాజ్యాంగం కల్పించిన అధికారాన్ని కూడా చెలాయించడాన్ని ఒర్చుకోలేకపోతున్నారు.

ఈ క్రమంలో కుమ్మెర ఘటనలో డాక్టర్ విశారదన్ పోరాటం హిందు స్వాభిమానానికి, మానవ గౌరవానికి, రాజ్యాంగ ఆత్మకు సంబంధించిన పోరాటంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఆయన నికార్సయిన పోరాటానికి పలువురు సామాజిక ఉద్యమకారులు, మేధావులు, రాజకీయ పార్టీలు మద్దతిస్తున్నాయి. సమాజం ముందుకు వెళ్లాలంటే అగ్రకులాలు ఆధిపత్య భావాలను విడిచిపెట్టి ప్రజాస్వామ్య గణతంత్ర విలువలను గౌరవించాలి.

రాజ్యాంగ సమానత్వం పేజీల్లో మాత్రమే కాకుండా ఆలయ గర్భగుడిలోనూ, మన హృదయాల్లోనూ ప్రతిఫలించాలి. ఇందుకై సంస్థాగత మార్పులు అవసరం. దేవాలయాల నిర్వహణలో సమాన ప్రాతినిధ్యం కావాలి. కుల ఆధారిత అహంకారాన్ని సామాజికంగా ఖండించే ధైర్యం ప్రతి ఒక్కరిలో రావాలి. కుమ్మెర గ్రామ ఘటనలో చాకలి కుటుంబంపై దాడి చేసిన నిందితుల్ని వెంటనే శిక్షించి బాధితులకు న్యాయం చేయాలి. ఆధ్యాత్మిక ప్రపంచంలో అణగారిన వర్గాలను భక్తులుగా మాత్రమే చూడడం సరికాదు. వారికి నాయకత్వం, నిర్ణయాధికారం, గౌరవప్రదమైన ప్రాతినిధ్యం లభించినప్పుడే హిందువులంతా బంధువులు అవుతారు.

అదే విధంగా అట్టడుగు వర్గాలు కేవలం భక్తులుగా మిగిలిపోతే సరిపోదు. శివుని సామాజిక సమానత్వం, సమ్మక్క-సారలమ్మల, చాకలి ఐలమ్మల పోరాటంబాటలో నడిచినప్పుడే ఆధిపత్యం అంతమవుతుంది. అప్పుడే రాజ్యాంగం కోరుకున్న సమానత్వం అమలవుతుంది. లేదంటే బిసి, ఎస్సి, ఎస్టిలు అంధభక్తులుగా మిగిలి, ఆధిపత్య వర్గాల చేతుల్లో బలవడమే అవుతుంది. ఇప్పటికైనా అట్టడుగు వర్గాలంతా మేల్కొని కుమ్మెర ఘటనలో న్యాయం కోసం ఉద్యమించాలి. లేదంటే చరిత్రలో తప్పుచేసిన వాళ్ళగా మిగిలిపోతారు.




కేఎల్ రాములు అమృత్ తెలంగాణ తెలుగు దినపత్రిక నిర్మల్ జిల్లా ఉనిజాంబాద్ ఇంచార్జ్

# సెస్ ను విలీనం చేస్తేనే అవినీతి ఆగుతుంది






రాజన్న సిరిసిల్ల : సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంస్థ సెస్ లో 2026-27 సంవత్సరపు వార్షిక ఆదాయ ఆవశ్యకత పై విద్యుత్ నియంత్రణ మండలి (ఈ ఆర్ సి )బృందం బహిరంగ విచారణ చేపట్టింది. సెస్ పరిధిలోని వినియోగదారులు తమ సమస్యలను ఈఆర్సికి వివరించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో తెలంగాణ ఈ ఆర్ సీ బుధవారం నిర్వహించిన బహిరంగ విచారణకు హాజరైన తెలంగాణ ఈఆర్సీ చైర్మెన్ డాక్టర్ జస్టిస్ డీ నాగార్జున, కే రఘు, ఈఆర్సీ టెక్నికల్ విభాగం సభ్యుడు, సీ హెచ్ శ్రీనివాస్ రావులకు సెస్ అధికారులు స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చం అందజేసారు. అనంతరం జిల్లా సమీకృత కార్యాలయంలో జరిగిన బహిరంగ విచారణలో సెస్ సంస్థ వినియోగదారులకు ఎలాంటి సేవలందిస్తున్నారో సెస్ అధికారులు వివరించారు. సంస్థ మనుగడకు తీసుకుంటున్న చర్యల్ని సభ్యుల ముందు క్లుప్తంగా వివరించారు అనంతరం వివిధ గ్రామాల నుండి హాజరైన సెస్ వినియోగదారులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.

సెస్ సంస్థ లో ట్రాన్స్ కో విధానాలు అమలవుతున్నప్పుడు ఈ సంస్థను ట్రాన్స్ కో లోఎందుకు విలీనం చేయడం లేదనీ ప్రశ్నించారు. పాలకవర్గం నిర్ణయాల వల్ల సంస్థ అనేక రాష్ట్రాల్లో ముందుకు సాగుతుందని కానీ ఇక్కడ అలా లేదని ఇది భరించే ఓపిక వినియోగదారులకు లేదని వెంటనే సెస్ సంస్థను ట్రాన్స్ కో లో వెంటనే విలీనం చేయాలని పలువురు డిమాండ్ చేశారు. పాలకవర్గం ఉండడం వల్ల అనేక అవినీతి అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని వీటన్నిటిని నియంత్రించాలంటే ఈ సంస్థను కాపాడాలంటే విలీనం ఏకైక మార్గమని అన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలి..

తంగళ్ళపల్లి :అమృత్ తెలంగాణ: గ్రామాల అభివృద్ధిలో సర్పంచులతోపాటు వార్డు సభ్యులు కూడా భాగస్వాములు కావాలని జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ ఉద్దీన్ అన్నారు. ఇటీవలే నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఐదు రోజుల శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిక్షణలో మండలంలోని అంకిరెడ్డి పల్లె, అంకుసాపూర్, బాలమల్లు పల్లె, చీర్లవంచ, చింతల్ టాన, చిన్న లింగాపూర్, దేశాయిపల్లి, గండి లచ్చపేట గ్రామాల్లోని 80 మంది వార్డు సభ్యులకు ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పంచాయతీ అధికారి షరీఫుద్దీన్ వార్డు సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. ఎప్పటికప్పుడు గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా తమ వంతు సహకారాన్ని సర్పంచులకు అందించాలని సూచించారు. ఐదు రోజుల నిర్వహించే ఈ శిబిరాన్ని ప్రతి వార్డు సభ్యులు తప్పక హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ మీర్జా అఫ్జల్ అహ్మద్ బిగ్, సూపర్ ఇండెంట్ రమేష్, రాజనర్సు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్లు, ఉప సర్పంచ్ లు , వార్డు మెంబర్లు





సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజాపాలన చూసి గ్రామాలు కాంగ్రెస్ బాట పడుతున్నాయని ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మావల మండలం బట్టిసావర్గం గ్రామ సర్పంచ్ మెట్పెల్లి శ్రీనివాస్ రెడ్డి, జైనథ్ మండలం నిరాల గ్రామ సర్పంచ్ చౌదరి ప్రభాకర్, ఉప సర్పంచ్ ఫిరోజ్, భోరజ్ మండలం తరోడా ( బి) గ్రామ సర్పంచ్ బోయర్ అరవింద్, ఆదిలాబాద్ రూరల్ మండలం దిమ్మ గ్రామ సర్పంచ్ కొండ లక్ష్మణ్ లకు మంత్రి జూపల్లి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు చూసి పార్టీలో చేరినట్లు సర్పంచ్ లు ,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తెలిపారు. ప్రభుత్వ సహకారంతో తమ గ్రామాలను అభివృద్ధి చేసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్, నల్ల గణపతి రెడ్డి, తడిసేన వెంకట్ రెడ్డి, బోజారెడ్డి , ఆత్మ కమిటీ చైర్మన్ సంతోష్ రావ్, ఏవన్ ,ఖయ్యూమ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపాలి




జన్నారం :అమృత్ తెలంగాణ: 3-5 ఏళ్ల పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీలకు పంపాలని తిమ్మాపూర్ సర్పంచి గుడ్లావత్ సంగీత, అంగన్వాడి టీచర్ జాడి సంజీవరాణి సూచించారు. బుధవారం తిమ్మాపూర్ అంగన్వాడీ కేంద్రం-1లో గర్భిణులు, బాలింతలకు బాలామృతం, గుడ్లు, పౌష్టికాహారం పంపిణీ చేశారు. ప్రభుత్వం అందించే ఈ ఆహారం ఎంతో బలవర్ధకమైనదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాజు, ఆశా కార్యకర్త రజిత ఆయా గుండ మమత గర్భిణీలు బాలింతలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సమస్యలపై విద్యార్థులకు అవగాహన సదస్సు




తంగళ్ళపల్లి : అమృత్ తెలంగాణ: అంతర్జాతీయ సమస్యలపై విద్యార్థులకు అవగాహన సదస్సును మోడల్ స్కూల్ లో నిర్వహించారు. మండెపల్లి మోడల్ స్కూల్లో మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. నిర్వహించడం ఈ ప్రోగ్రాం ద్వారా పిల్లలలో యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ వివిధ సమస్యలపై ఎలా స్పందిస్తుందో తెలియజేస్తూ, విద్యార్థులను వివిధ దేశాల తరఫున ప్రతినిధులుగా వ్యవహరింపజేస్తూ, అంతర్జాతీయ సమస్యలపై ఆయా దేశాల తరఫున మాట్లాడించారు. అనంతరం విద్యార్థులకు అంతర్జాతీయ సమస్యలపై అవగాహన కల్పించారు. జిల్లాస్థాయిలో ఎంపిక కాబడిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మార్చి నెలలో నిర్వహించే పోటీలలో పాల్గొంటారని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ శైలజ,పాఠశాల ప్రిన్సిపాల్ మామిల్ల విఠల్,జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్స్ రమేష్, శ్రీకాంత్ నిర్వాహకులుగా వ్యవహరించారు.

# నేరెళ్ల బాధితులకు న్యాయం చేయాలి..



తంగళ్ళపల్లి :అమృత్ తెలంగాణ: 2017లో జరిగిన నేరెళ్ల ఘటనలో పోలీసుల చేతిలో చిత్రహింసలకు గురైన నేరెళ్ల బాధితులకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని రాజ్యాధికార పార్టీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తంగళ్ళపల్లి మండలం నేరెళ్లలో జరిగిన ఘటనలో హింసకు గురైన నేరెళ్ల బాధితులను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బుధవారం నేరెళ్ల గ్రామంలో వారిని పరామర్శించారు. అప్పుడు జరిగిన ఘటనలో పోలీసులు అమానుషంగా థర్డ్ డిగ్రీ ఇచ్చారని బాధితులు గుర్తుచేసుకుంటూ తమకు ఇప్పటికీ న్యాయం జరగలేదని ఏ ప్రజా ప్రతినిధి కూడా తమను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ... ఈ కేసులో బాధ్యులైన పోలీస్ అధికారులపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వెంకట్రావుపేటలో విద్యార్థులకు డెస్కులు పంపిణీ



తొగుట :అమృత్ తెలంగాణ: గ్రామీణ విద్యార్థులకు పట్టుదల ఎక్కువగా ఉంటుందని, వారు తలుచుకుంటే ఎలాంటి లక్ష్యమైనా చేరుకుంటారని లోహిత్ సాయి ఆసుపత్రి అధినేత డా. ఆమిరిశెట్టి భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వెంకట్రావుపేటలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల లో విద్యార్థులకు డెస్కులు లేకపోవడంతో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడి పల్లి రాంరెడ్డి అభ్యర్ధన మేరకు 9వ తరగతి విద్యార్థులకు 20 డెస్కులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన స్వగ్రామం ఈ మండలంలోని పల్లెపహాడ్ గ్రామం అన్నారు.

మల్లన్న సాగర్ ప్రాజెక్టు లో ముంపునకు గురి కావడం బాధాకరం అన్నారు. నేను మా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం చేశానని వివ రించారు. డాక్టర్ కావాలని కష్టపడి ప్రొఫెసర్ స్థాయికి ఏదిగానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు పేదరికంను చాలెంజ్ గా స్వీకరించి ముందుకు సాగాలని హితావు పలికారు. చదువుతోనే ఏదైనా సాధ్యమని, చదువు ద్వారానే తాను ఈస్థాయికి చేరుకున్నానని చెప్పారు. ప్రణాళికాబద్ధంగా అభ్యాసం చేస్తే ఏదైనా సాధ్యమేనని విద్యార్థులకు సూచించారు.

వెంకట్రరావుపేట పాఠశాలలో మౌళిక వసతుల కల్పన కోసం తన వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చానని గుర్తు చేశారు. ఇచ్చారు. ఈ సందర్భంగా 9వ తరగతి విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు అందించారు. అనంతరం డాక్టర్ ను గ్రామ సర్పంచ్ బండారు కవిత స్వామిగౌడ్, హెచ్ ఎం నయీమా కైసర్ ఘనంగా శాలువాతో సన్మానించారు. ఎంఇవో నర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం డా. భాస్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని మిగతా దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమం లో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, ప్రముఖ కవి బండకాడి అంజయ్యగౌడ్, కార్యదర్శి రవీందర్, ఉప సర్పంచ్ లచ్చొల్ల లింగం, వార్డు సభ్యులు వడ్డె లలిత నర్సింహులు, జహంగీర్, పిట్ల వెంకటేష్, ఎంగలి నరేందర్, మిద్దె శ్రీనివాస్, కత్తుల రాణి రమేష్, వడ్డె శ్యామల నర్సిం హులు, గ్రామ పెద్దలు డబ్బికారి పెంటోజి, పులిగారి శివయ్య, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ గుర్తింపు హాజరుతో కూలీలకు ముప్పు తిప్పలు



మునిపల్లి.అమృత్ తెలంగాణ: ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలకు ఏర్పాటుచేసిన ముఖ గుర్తింపు హాజరు కూలీల పాలిట శాపంగా మారింది. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే కూలీలు సిగ్నలింగ్ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో హాజరు కోసం గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా పారదర్శకంగా ఉండేందుకుగాను కేంద్ర ప్రభుత్వం ఆధునాతన సాంకేతిక విధానాన్ని ఉపయోగించుకొని కూలీల హాజరు నమోదు కార్యక్రమంలో భాగంగా ముఖ గుర్తింపు హాజరు పథకాన్ని ప్రవేశపెట్టింది. అయితే పనికి వెళ్లగానే హాజరు తో పాటు పని పూర్తయిన తర్వాత కూలీలు హాజరు నమోదు చేసుకోవాలి. అసలు తిప్పలు ఇక్కడే వచ్చింది. పని కంటే ముందు హాజరు వేసుకోవాలన్న సిగ్నల్ లేక గంటల తరబడి నిరీక్షిస్తున్నామని పని పూర్తయిన తర్వాత చెక్ అవుట్ హాజరు కోసం కూడా పని చేసి అలసిపోయిన మేము తిరిగి హాజరు వేసుకోవాలంటే గంటల తరబడి నిరీక్షించి ఎండలో వేచి చూస్తున్నామని కూలీలు పేర్కొంటున్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఉపాధి హామీ పథకం కింద పని చేసే కూలీలకు ముఖ గుర్తింపు హాజరు విధానాన్ని తొలగించి పాత పద్ధతిని కొనసాగించాలని ఉపాధి కూలీలు డిమాండ్ చేస్తున్నారు.

# బొగ్గు లారీల దుమ్ముతో ఎగలేం.!



మల్హార్ రావు : అమృత్ తెలంగాణ: మండల కేంద్రమైన తాడిచెర్ల నుంచి కొయ్యూర్ వరకు నిత్యం బొగ్గు లారీలతో రద్దీగా ఉండడంతో ఇండ్లు, వరి, పత్తి,మిర్చి పంటలపై దుమ్ము,దూళి చేరడంతో తాము ఎగలేకపోతున్నామని ప్రజలు వాపోతున్నారు. లారీలు వేగంగా వెళ్లడం ద్వారా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించడం జరుగుతుందని,రెండుమూడు రోజులకొక్కసారి మూగ జీవాలు ప్రమాదాలకు గురికావడం జరుగుతుందని మండలంలోని మల్లారం, దబ్బగట్టు ప్రజలు బుధవారం రోడ్డుపై రోడ్డుపై బైఠాయించి,ఆందోళ, నిరసన చేపట్టారు.

దీంతో ట్రాఫిక్ జమై ప్రయాణికులు ఇబ్బందులకు గురైయ్యారు. బొగ్గు లారీలు పరిమితికి మించి బొగ్గు రవాణా చేయడంతో రోడ్డు ముక్కలై రోడ్డుపై ప్రయాణం చేయాలంటే నరకయాతన అనుభవిస్తున్నామని ప్రజలు వాపోతున్నారు. పరిమితికి మించి బొగ్గు రవాణా చేస్తున్న లారిలపై చర్యలు తీసుకోవాల్సిన ఆర్అండ్ బి అధికారులు అమ్యామ్యాలకు తలొగ్గి ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని ప్రజలు మండిపడ్డారు. ఇప్పటికైనా సంబంధించిన ఉన్నతాధికారులు రోడ్డు నిర్మాణం చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా బొగ్గు రవాణా చేస్తున్న లారీలని సీజ్ చేయాలని,దుమ్ము,దూళి రాకుండా ఎప్పటికప్పుడూ జెన్కో అధికారులు చర్యలు తీసుకోవాలని లేదంటే లారీలను నిత్యం అడ్డుకోవడం జరుగుతుంది ప్రజలు హెచ్చరించారు.

# రోడ్డు భద్రత ప్రచారంలో భాగంగా కంటి వైద్య శిబిరం




కాటారం :అమృత్ తెలంగాణ: రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, డ్రైవర్లలో భద్రతపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా Telangana Police ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ARRIVE ALIVE -- Road Safety Campaign కార్యక్రమంలో భాగంగా కాటారం లో ఐ చెకప్ శిబిరం నిర్వహించారు.

ఈ శిబిరాన్ని కాటారం డీఎస్పీ ఏ. సూర్యనారాయణ గారి ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్యంగా ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. డ్రైవింగ్ సమయంలో స్పష్టమైన చూపు ఎంతో ముఖ్యమని, కంటి సమస్యలు ముందుగానే గుర్తిస్తే ప్రమాదాలను నివారించవచ్చని అధికారులు తెలిపారు.


ఈ కార్యక్రమంలో మొత్తం 150 మంది ఆటో డ్రైవర్లు మరియు లారీ డ్రైవర్లు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి వైద్యుల సూచనలు ఇవ్వడంతో పాటు తగిన చికిత్స పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ కాటారం ఈ. నాగార్జున రావు, ఎస్సై కాటారం ఏ. శ్రీనివాస్ తదితరులు పాల్గొని డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలను వివరించారు. ఈ విధమైన శిబిరాలు తరచూ నిర్వహించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆరంజ్ అందాల మీనూ ని చూశారా!



తాజాగా మీనాక్షి చౌదరి షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఆరంజ్ కలర్ ఔట్ ఫిట్‌లో మీనాక్షి చౌదరి నడుము ఒంపులు చూపిస్తూ నాభి అందాలతో మతి పోగొడుతోంది 'ఇచట వాహనములు నిలుపరాదు' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి. తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాలను ఈ అమ్మడు సొంతం చేసుకుంది. మొదటి సినిమా కమర్షియల్‌గా నిరాశ పరచినా ఆ తర్వాత ఖిలాడి, హిట్ 2 సినిమాల్లోనూ ఆఫర్లు దక్కించుకోవడం ద్వారా టాలీవుడ్‌లో స్టార్‌డం దక్కించుకుంది. గత ఏడాది ఈ అమ్మడికి అత్యంత కీలకమైన సంవత్సరంగా చెప్పుకోవచ్చు. 2024 ఆరంభంలో మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వచ్చిన మోస్ట్ అవైటెడ్ మూవీ 'గుంటూరు కారం' సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా నటించిన విషయం తెల్సిందే. గుంటూరు కారం సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచిన ఆ తర్వాత వచ్చిన సినిమాలతో మీనాక్షి చౌదరికి మంచి గుర్తింపు లభించింది. ముఖ్యంగా ఏడాది చివర్లో వచ్చిన 'లక్కీ భాస్కర్' సినిమా భారీ విజయాన్ని తెచ్చి పెట్టింది. ఆ తర్వాత వచ్చిన మట్కా, మెకానిక్ రాకీ సినిమాలు సైతం మీనాక్షి చౌదరిని ప్రేక్షకులకు మరింత చేరువ చేశాయి. గత ఏడాది చేసిన సినిమాలన్నీ ఒక ఎత్తు అయితే 2025 సంక్రాంతికి వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా మరో ఎత్తు. వెంకటేష్ తో కలిసి నటించిన మీనాక్షి చౌదరికి కెరీర్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయం దక్కింది. రూ.300 కోట్ల వసూళ్లు సాధించిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో మీనాక్షి చౌదరి ఫుల్ బిజీ కాబోతుంది. యువ సామ్రాట్ ఇక మరింత జాగ్రత్తగా! సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో మీనూ పాత్రలో పోలీస్ ఆఫీసర్‌గా కనిపించి మెప్పించింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. సోషల్ మీడియాలోనూ ఈ అమ్మడి క్రేజ్ విపరీతంగా పెరిగింది. తాజాగా మీనాక్షి చౌదరి షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

# సాహో శ్రద్ధ రెబలిజం



ఇదిలా ఉంటే శ్రద్ధా కపూర్ హోలి ఫోటోషూట్లు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ప్రఖ్యాత మ్యాగజైన్ కవర్ పేజీపై శ్రద్ధా లుక్ ఇప్పుడు యూత్ లో హాట్ టాపిగ్గా మారింది. తో దక్షిణాదికి పరిచయమైంది శ్రద్ధా కపూర్. ఈ బ్యూటీ అందచందాలు, డీసెంట్ పెర్ఫామెన్స్ యూత్ ని ఆకర్షించాయి. బాలీవుడ్ లో బిజీ నాయికగా కెరీర్ ని కొనసాగిస్తున్న శ్రద్ధా ఇటీవలే ఎన్టీఆర్ – హృతిక్ కాంబినేషన్ లో వస్తున్న ప్రత్యేక గీతంలో నర్తించేందుకు అంగీకరించిందని కథనాలొచ్చాయి. బన్ని పుష్ప 2 లో ఆఫర్ ని కాదనుకున్నా ఎన్టీఆర్ సినిమాపై ఆసక్తిని కనబరచడంపై ఫ్యాన్స్ లో చర్చ సాగుతోంది. ఇదిలా ఉంటే శ్రద్ధా కపూర్ హోలి ఫోటోషూట్లు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ప్రఖ్యాత మ్యాగజైన్ కవర్ పేజీపై శ్రద్ధా లుక్ ఇప్పుడు యూత్ లో హాట్ టాపిగ్గా మారింది. శ్రద్ధా కపూర్ స్టైలిష్ , స్పైసీ అవతార్ లతో మతులు చెడగొట్టింది. అంతేకాదు శ్రద్ధా మునుపెన్నడూ కనిపించనంత రెబల్ గా కనిపించిందని యూత్ కామెంట్ చేస్తున్నారు. శ్రద్ధా కపూర్ స్టైల్ ఐకాన్‌గా చార్ట్‌లో గేమ్ ఛేంజర్ గా ఎదిగింది. ది నాడ్ ఫోటోషూట్ కోసం తెలుపు రంగు ఉన్నితో తయారు చేసిన టాప్‌ను ధరించిన శ్రద్ధా, ఆస్కార్ డి లా రెంటా అల్మారాల నుండి వన్-సైడ్ స్లీవ్‌లను ఎంపిక చేసుకుంది. తన లుక్‌ను బ్లాక్ లెదర్ షార్ట్స్ తో మ్యాచ్ చేసింది. మ్యాచింగ్ బ్లాక్ బూట్లు- చైన్ నెక్లెస్‌తో లుక్ ని యాక్సెసరైజ్ చేసింది. మినిమల్ మేకప్ శ్రద్ధాలో హోలి కంటెంట్ ని రెట్టింపు చేసింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. శ్రద్ధా కెరీర్ పరంగా పూర్తి బిజీగా ఉంది. ఈ భామ తదుపరి మడాక్ ఫిలింస్ ఫ్రాంఛైజీలో కొనసాగుతుంది. అలాగే క్రిష్ 4లోను నటించే అవకాశం ఉందని కథనాలొచ్చాయి.

# మైల్ స్టోన్ సినిమాలకు రిస్క్ చేస్తున్న తండ్రీ కొడుకులు



గత కొన్ని సినిమాలుగా వరుస ఫ్లాపులతో సతమతమైన నాగ చైతన్యకు తండేల్ సినిమా ఇచ్చిన రిలీఫ్ అంతా ఇంతా కాదు. చందూ మొండేటి దర్శకత్వంలో నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. తండేల్ సక్సెస్ ఇచ్చిన జోష్ లో నాగ చైతన్య తన తర్వాతి సినిమాను విరూపాక్ష ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వంలో చేస్తున్న సంగతి తెలిసిందే. చైతన్య కెరీర్ లో 24వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమా కూడా విరూపాక్ష లానే మిస్టిక్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందుతుండగా, శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్ లో బీవీఎస్ఎన్ ప్రసాద్ ఈ సినిమాను భారీ బడ్జెట్ తో రూపొందిస్తున్నారు. ప్రస్తుతం సెట్స్ పై ఉన్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా, మీనాక్షి చౌదరి NC24లో హీరోయిన్ గా నటిస్తున్నారు. అయితే NC24 పూర్తయ్యాక చైతూ చేయబోయే సినిమా విషయంలో నాగ చైతన్య తన తండ్రిని ఫాలో అవుతున్నట్టు తెలుస్తోంది. అవును నిజమే. కుబేర సినిమాతో బ్లాక్ బస్టర్ ను ఖాతాలో వేసుకున్న నాగార్జున, ఆగస్టులో కూలీ సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించబోతున్నారు. కానీ ఈ రెండు సినిమాల్లోనూ నాగార్జున హీరో కాదు, నా సామిరంగ తర్వాత నాగ్ సోలో హీరోగా మరో సినిమాను చేసింది లేదు. నాగ్ సోలో హీరోగా చేయనున్న తర్వాతి సినిమాకు తమిళ డైరెక్టర్ రా. కార్తీక్ దర్శకత్వం వహించనున్నారని ఇప్పటికే వార్తలొచ్చాయి. ఆల్రెడీ డిస్కషన్స్ జరిగాయని, ఆగస్టు లో నాగార్జున బర్త్ డే సందర్భంగా సినిమాను అనౌన్స్ చేస్తారని అంటున్నారు. అయితే ఇప్పుడు నాగ చైతన్య కూడా తన తర్వాతి సినిమా విషయంలో తండ్రి బాటలోనే వెళ్తున్నట్టు తెలుస్తోంది. NC24 పూర్తయ్యాక చైతూ ఓ తమిళ డైరెక్టర్ తో సినిమా చేయడానికి జత కడుతున్నారని తెలుస్తోంది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# కాక పుట్టించే బ్యూటీ క్రేజీ ఛాన్సులకు దూరంగా!



యంగ్ బ్యూటీ ఇవానా గురించి పరిచయం అవసరం లేదు. అమ్మడు 'లవ్ టుడే' సినిమాతో తెలుగు నాట బాగా ఫేమస్ అయింది. యంగ్ బ్యూటీ ఇవానా గురించి పరిచయం అవసరం లేదు. అమ్మడు 'లవ్ టుడే' సినిమాతో తెలుగు నాట బాగా ఫేమస్ అయింది. యూత్ ఫుల్ లవ్ స్టోరీతో యువతకి బాగా రీచ్ అయింది. 'లవ్ టుడే' తమిళ అనువాద చిత్రమైనా సక్సెస్ ఆమెకు మంచి గుర్తింపును తీసుకొచ్చింది. దీంతో తెలుగులో మంచి కెరీర్ ఉంటుందని అంతా భావించారు. కానీ అమ్మడి కెరీర్ మాత్రం అలా సాగడం లేదు. 'లవ్ టుడే' తర్వాత తెలుగులో ఓ సినిమాకి సైన్ చేసింది. అదే 'సెల్ఫిష్'. దిల్ రాజు తమ్ముడు కుమారుడు అశిష్ రెడ్డి హీరోగా మొదలైన ప్రాజెక్ట్ ఇది. అయితే ఈసినిమా ప్రారంభమై చాలా కాలమవుతుంది. ఇంకా ఈ సినిమా సెట్స్ లోనే ఉంది. దిల్ రాజుసొంత నిర్మాణ సంస్థలోనే పట్టాలెక్కించిన చిత్రమిది. అయితే ఇదే సమయంలో రాజుగారు కొన్ని భారీ బడ్జెట్ చిత్రాలు కూడా పట్టా లెక్కించారు. దీంతో నిర్మాణ పరంగా ఇబ్బందులు తలెత్తడంతో సెల్ఫిష్ ని తాత్కాలికంగా వాయిదా వేసారు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com